నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు | నంద్యాల

గురువారం | 06 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తాం..

- 15 రోజుల్లోగా ఆన్‌లైన్‌లో అనుమతుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ఉమ్మడి జిల్లాలో అనధికారికంగా 278 నాన్ లేఅవుట్‌లు
- కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు


సమావేశంలో మాట్లాడుతున్న కుడా ఛైర్మన్ సోమిశెట్టి

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా కూడా అనుమతులు లేకుండ అక్రమంగా నిర్మించిన నిర్మాణాలకు తగిన జరిమానా లు చెల్లించి క్రమబద్ధీకరించుకో వాలని లేకపోతే వాటి నిర్మాణా లను కూల్చివేస్తామని కూడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం నగరంలోని ఏ క్యాంపులో ఉన్న కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో విలేకర్ల మిగతా 2లో

## ఆత్మకూరులో స్టాంప్‌లకు
# రెక్కలొచ్చాయ్..!

- కృత్రిమ కొరత సృష్టిస్తున్న స్టాంప్ వెండర్లు
- ఎవ్వరికి చెప్పినా సరే.. రెట్టింపు ధర చెల్లిస్తేనే స్టాంప్
- వాటా పుచ్చుకొని అధికారులు మిన్నకున్నారని ఆరోపిస్తున్న ప్రజలు


**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు సబ్ రిజష్టర్ పరిధిలో స్టాంప్‌ల కృత్రిమ కొరత సృష్టిస్తూ వెండర్లు స్టాంప్‌లకు రెక్కలు తెప్పిస్తున్నారు. స్టాంప్‌లకు రెక్కలు రావడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇతర పనుల కోసం వచ్చిన ప్రజలకు వెండర్లు పట్టపగలే చుక్కలు చూపిస్తు జేబు లు నింపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తు న్నారు. అడిగినంతా ఇస్తేనే స్టాంప్ లేదంటే నీఇష్టం వచ్చిన కాడికి పో, మిగతా 2లో


.ఆత్మకూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం


బాధ్యతలు చేపడుతున్న దీపిక పాటిల్

### ఏపీఎస్‌పీ బెటాలియన్ కమాండెంట్‌గా
## దీపిక బాధ్యతలు స్వీకరణ

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు ఏపిఎస్‌పి 2వ బెటాలియన్ కమాండెంట్‌గా దీపిక పాటిల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేకర్ల సమావే శంలో ఆమె మాట్లాడారు. పోలీసుల సంక్షేమానికి నిరం తరం కృషి చేస్తానని వెల్లడిం చారు. మిగతా 2లో


ఆలయంలో వెలసిన నీలకంఠేశ్వరుడు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** చేనేతపురి ఎమ్మిగనూరు జాతరకు ఏళ్ల తరబడి చరిత్ర కలిగుంది.. ఎంతో మహిమానితులు శ్రీ నీలకంఠుడనే నమ్మకం భక్తుల్లో ఉంది.. కులమ తాలకు అతీతంగా జరుపునే ఈజాతర పుష్య మాసంలో మొదలై మాఘమాసాంతం వరకు 40 రోజులు కొనసాగుతుంది.. ఎన్నడూ లేని విదంగా జాతర ఉత్సవం ఆరంభం నాటి నుండి నేటి వరకు అంతా అప్రతిష్టను తెచ్చిపెట్టింది.. గతంలో జాతరలో దొంగలు పడేవారు ఎలాంటి వారంటే సెల్ ఫోన్‌లు, దుకాణాల్లో చిన్నచిన్న చోరీలు జరేగేవి..అలాంటిది అందుకు బిన్నంగా ఈ ఏడాది ఏకంగా వాహనాలు, ఆభరణాలపై దొంగల కన్ను పడింది.. మిగతా 2లో


చోరీల వల్ల జనం లేక వెలవెల బోతున్న జాతర


వలసల వల్ల కొనుగోలు ఆగిపోయిన వ్యవసాయ సామాగ్రి

- ఎన్నడూ లేని విధంగా ఇలా దొంగలు పడ్డారు..!!
- కారు,బైకులు,ఆభరణాలు చోరీ
- భయాందోళనలో ప్రజలు.. మందగించిన వ్యాపారాలు
- వ్యవసాయ సామాగ్రి పై రైతులు, రైతు కూలీల వలస దెబ్బ


## శ్రీ నీలకంఠా..
# ఏమిటో అప్రతిష్ఠ



### యువత నైపుణ్యాలను పెంపొందించుకొని
## ఉపాధి అవకాశాలను పొందాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

**కర్నూలు రూరల్,మేజర్ న్యూస్ :** యువత నైపుణ్యాలను పెంపొందిం చుకుని ఉపాధి అవకాశాలను పొం దాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా సూచించారు. బుధవారం బి.తాండ్ర పాడులో కెనరా బ్యాంక్ ఆద్వర్యంలో నూతనంగానిర్మించిన గ్రామీణ స్వయం మిగతా 2లో


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌కుమార్

### ఆ అధికారి రూటే
# సపరేటు..



- పర్సెంటేజీ ఇస్తే ఓకే.. లేదంటే ఇంటికి..
- నా అనుకునే వారికి కంచంలో.. కానీ వారికి ఆకులలో..
- సిబ్బంది పై వేధింపులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** వడ్డించేవాడు మనవాడు ఉన్నప్పుడు బంతిలో చివరగా ఉన్న అన్ని అందుతాయనే సామేత గుర్తుకొస్తున్నాయి. ఈ అధికారి విధులను చూస్తే నా అనుకొనే వారికి (కానివారికి) మిగతా 2లో

## ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండండి

- సానుకూల దృక్పథంతో వ్యవహరించండి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బాధ్యతలు స్వీకరించిన ప్రతి ప్రభు త్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ ఎస్ హాల్‌లో లైఫ్ కోచ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ రాంబాబు నిర్వహించిన స్ట్రెస్ మేనేజ్‌మెంట్, పాజిటివ్ థింకిం గ్‌పై జిల్లా అధికారులకు, ఉద్యోగుల కు ఏర్పాటు చేసిన ఓరియేంటేషన్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డీఆర్వో రామునాయక్, డీఆర్‌డీఏ పిడి శ్రీధర్‌రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి మిగతా 7లో

సూర్య



# అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తాం..!

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 278నాన్ లేఔట్లు ఉన్నాయని వాటన్నింటికి ఇప్పటికే నోటీసులు ఇచ్చామని వివరించారు. అనేక ప్రదేశాలలో జీప్లస్-2కు అనుమతులు తీసుకొని జీప్లస్-4 నిర్మాణాలు చేపట్టారన్నారు. ఇలాంటి ఘటనలు మంత్రాలయం నియోజకవర్గంలోనే అధిక సంఖ్యలో ఉన్నాయని మంత్రాలయంలో కొన్ని కట్టడాలు అక్రమంగా నిర్మించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని వారిని గుర్తించి నోటీసులను సైతం ఇచ్చినట్లు వివరించారు. నోటీసులు అందుకున్న వారు 15రోజుల్లోగా స్పందించకపోతే నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారులు నడుచుకోవాలని కోరారు. గత వైకాపా పాలనలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా కొందరు కృషి చేశారని అయితే నేటి కూటమి ప్రభుత్వంలో అలాంటి పప్పులు ఉడకవని హెచ్చరించారు. ఇప్పటికైనా అనుమతుల కోసం కూడాని సంప్రదించాలని ఆయన మీడియా ద్వారా కోరారు.

## ఆత్మకూరులో స్టాంప్‌లకు రెక్కలొచ్చాయ్..!

(మొదటి పేజీ తరువాయి)



సబ్‌రిజిస్ట్రార్ అబ్దుల్ కరీం

లేదా నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో అంటు ఖరాఖండిగా మాట్లాడుతూ ప్రజల నుంచి స్టాంప్ వెండర్లు ఉన్న ధరకంటే అధికంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నార నే ఆరోపణలు ప్రజల నుంచి గుప్పుమంటున్నాయి.తమ ఆస్తులను రిజిస్టర్లు చేయించుకునేందుకు స్టాంపులు తప్పని సరి. ఇదే అదునుగా భావించి వెండర్లు స్టాంపులు లేవంటూ కృత్రిమ కొరతకు తెరలేపుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. తప్పని పరిస్థితుల్లో అడిగినంత చెల్లిస్తు అధిక ధరలకు స్టాంపులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఉందని ప్రజలు వాపోతున్నారు. స్టాంపులకు ప్రభుత్వ అధికారులు రేటు నిర్ణయించి ముద్రించి పంపితే మా రూటు సపరేటూ, మారేటూ సపరే టే అంటూ అధిక ధరలకు విక్రయిస్తు జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి. ఇదేమని అడిగితే ఇది అంతే మాకొక్కరికే కాదు అధికారులకు వాటా ఇవ్వాలని ఇష్టమైతే తీసుకుంటే లేకుంటే వెళ్లండి అంటూ దురుసుగా సమాధానం ఇస్తున్నారని, ఎవ్వరికి చెప్పాలో తెలియక వారు నిర్ణయించిన ధరకే కొనుగోలు చేస్తున్నామంటూ తమ గోడును వినిపిస్తున్న సంఘటనలు లేకపోలేదు. ఏది ఏమైనా ఆత్మకూరులో స్టాంపులకు రెక్కలొచ్చాయని ప్రజలు చెప్పకనే చెబుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై ముడుపులు తీసుకోవడం వల్లే అధికారులు నోరు మెదపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సబ్‌రిజిస్ట్రర్ అబ్దుల్ కరీంను వివరణ కోరగా స్టాంపులు కొరతగా ఉండడం వాస్తవమేనని, కొరత ఉన్నా లేకున్నా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే స్టాంపులను విక్రయించాలని అన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే ఎంతటి వారైన సరే చర్యలు తీసుకుంటామని అన్నారు. స్టాంపు విక్రయ దారులకు ప్రభుత్వం ముందుగానే 5శాతం ఇస్తుందని, ప్రజలకు అధిక ధరలకు విక్రయించరాదని, అలాంటివి తనదృష్టికి తెస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఏపిఎస్‌పి బెటాలియన్ కమాండెంట్‌గా దీపిక బాధ్యతలు స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా బెటాలియన్ అధికారుల నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు. అడిషనల్ కమాండెంట్ మెహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను పొందాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి శిక్షణ సంస్థ భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు విద్యతో పాటు వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు. పట్టణ ప్రాంతాల్లోని యువతీ,యువకులతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ,యువకులకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. గ్రామీణ యువతో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి కెనరా బ్యాంక్,రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. మంచి సౌకర్యాలతో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కోర్సుల్లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కల్యాణి,జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మిత్ తాయలు మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా చాలా సంవత్సరాల నుండి యువతీ,యువకులు నైపుణ్య పరంగా శిక్షణను ఇచ్చి వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన కలెక్టర్‌కు విద్యార్థినీలు ఘనస్వాగతం పలికారు. అనంతరం సంస్థలోని వర్క్‌షాప్స్,ల్యాబ్స్ తదితర వాటిని ప్రారంభించి పరిశీలించారు. అలాగే శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినీలకు యూనిఫాం,సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్,శిక్షణ సంస్థ డైరెక్టర్ పుష్పకుమార్,ఎల్డిఎం రామచంద్రరావు,డిఆర్‌డిఏ పిడి నాగశివలీల,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కష్టపడి చదవండి.. ఉన్నత శిఖరాలకు ఎదగండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పోటీ పరీక్షల్లో సరైన అవగాహన లేక ఎంతో మంది గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతి, యువకులు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న అన్నారు. బుధవారం స్థానిక ప్రతిభా కోచింగ్ సెంటర్ నందు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగేళ్ళ నుంచి నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు ప్రతి నిమిషం చాలా కీలకమైనదని, సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, జిల్లా అధ్యక్షుడు మధుశేఖర్, నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# శ్రీ నీలకంఠా..ఏమిటీ అప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

దీంతో జాతరలో కొనుగోళ్లకు ప్రజలు ముందుకు రాలేక పోతున్నారు.. ముఖ్యంగా మహిళలలు జాతరలో కొనుగోలు చేయ్యాలంటే భయాందోళనకు గురి అవుతున్నారు. ఆభరణాలు తులాలకు తులాలు బంగారం మాయం అవ్వడంతో జాతరలోకి ఎవ్వరూ రాక పోవడంతో ఈ ఏడాది వ్యాపారాలు చేసుకోలేక వ్యాపారులు కాకవికలం అయ్యారు. కనీసం వారు రవాణా కర్చులు కూడా అందుతాయా లేక నష్టాలు వస్తాయ్య యోచనలో పడ్డారు. జాతర ఆరంభం రోజే గోనెగండ్ల మండలంలోని ఓ గ్రామానికి వచ్చిన బందువులకు సంబంధించిన ఇనోవా కారు పట్టణ నడిబొడ్డు టౌన్‌బ్యాంకు ఆవరణ ముందు చోరీ చేశారు.. అక్కడ మొదలైన దొంగల బెడద ఇప్పటి వరకూ ఆగడంలేదు.. ఏకంగా జాతర చూసేందుకు వచ్చిన వారి ద్విచక్రవాహనాలు ఎత్తుకెళ్లడం ఎంత దారుణంగా ఉందో చూడండి.. 8 నుండి 10 మోటారు బైకులు అపహరణకు గురి అయ్యాయి.. అంతేకాక పెద్ద ఎత్తున జాతరకు తరలి వచ్చిన జనాల్లోకి దూరి ముసుగు దొంగలు ఏకంగా ఆభరణాలు ఎత్తుకెళ్లారు.. అది కూడా అందరికి తెలిసిన విషయం మేరకు 40 తులాలు ఉంటుందనేది సమాచారం . ఈ విషయాలు సామాజిక మాద్యమాల్లో భటాబయలు అవుతున్న నేపద్యంలో జాతర వద్దు.. ఇంటిలోనే ఉంటేనే ముద్దు అనే విదానాలకు ప్రజలు చేరుకున్నారు..బంగారం ధరలు భగభగ అంటున్న నేపద్యంలో ఆభరణాలు పోగొట్టుకున్న వారు లబోదిబోమంటున్నారు. ఇందులో కొందరు కేసులు పెట్టారు.. మరీ కొందరు నిమ్మకున్నారు.. 20 రోజుల నుండి జరుగుతున్న చోరీలు మాత్రం ఎవరికి పట్టడంలేదా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.. పట్టణ నిఘా విభాగం నిద్రపోయిందా.. 20 రోజులుగా కనీసం కారు దొంగలు దొరకపోవడం చూస్తుంటే ఎవరిని అనుమానించాలో అర్థం కావడంలేదు.. ఇదంతా పట్టణంలో బదాబాబుల పన్నాగం అనే అనుమానాలు లేకపోలేదు.. చోరీ దారులకు అండగా నిలిచారన్న విమర్శలు ఉన్న నేపద్యంలో రక్షణ శాఖకు చోరీలు పెను సవాలుగా మారాయి.. ఇన్నోవా కారు కర్ణాటక వైపుకు పోయినట్లు నిఘా నేత్రాలు కూడా చూపుతున్నట్టు సమాచారం.. అందులో కారులో వచ్చిన వారి ఆభరణాలు పెద్దమొత్తంలో అందులోనే ఉంచి కుటుంబం మహారథోత్సవం తిలకించేందుకు వెళ్లింది..అక్కడనే వారి కారు తాళాలు దొంగలించబడ్డాయి.. ఇలా అపహరణ చేసిన వారిని ఇంతవరకు ఎందుకు గుర్తించలేకపోతున్నారు.. ఎక్కడంది లోపం అంటూ ముక్కున వేలేసుకున్నారు పట్టణ ప్రజలు.. జాతర సందర్భంగా ఓ 5 ఏళ్ల బాలుడిని సెల్‌ఫోన్ చూయించి అపహరించిన దొంగలను మాత్రం పట్టణ పోలీసులు ఆగమేఘాలపై గుర్తించి షభాస్ అనిపించుకున్నారే తప్ప ఇంతటి చోరీలపై ఎందుకు మౌనంగా ఉన్నారా అనే అపవాదును మోసుకున్నారు. ఇక పోతే రైతు జాతరగా పేరున్న ఎమ్మిగనూరు జాతరకు వలసల దెబ్బ పడింది.. వ్యవసాయ పనిముట్లు అమ్మకాలు నెమ్మగించాయి.. వ్యాపారాలు చేసే రైతులు, రైతు కూలీలు పొట్టచేత బట్టుకుని వలసలు వెళ్లిన కారణంగా వ్యవసాయ పరికరాల అమ్మకాలు ఈ ఏడాది జరగలేదని వ్యాపారులు వాపోతున్నారు..

# ఆ అధికారి రూటే సపరేటు

(మొదటి పేజీ తరువాయి)

ఆకులలో అన్నట్లు ఉంది ఆమె ప్రవర్తన సిబ్బందికి మొదలైనాయి. కష్టాలు దుఃఖాలు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడి సిబ్బంది విధులు సాఫీగా కొనసాగుతున్నాయి. ఈ అధికారి ఆస్పరి మండలానికి రావడంతో మొదలయ్యా యి.సిబ్బంది ఇబ్బందులు ఈ అధికారి రూటు సపరేటు అన్నట్లు ఉన్నాయి. ఆమె విధులు, అంగన్‌వాడి సెంటర్లను విజిట్ పేరుతో భయాందోళనకు గురి చేస్తుందని కూరగాయలు, అద్దె మొదలగు బిల్లులో పర్సంటేజ్ ఇవ్వకపోతే వాళ్లని విజిట్ చేసి వేధిస్తుందనే విమర్శలు ఉన్నాయి. తనకు అనుకూలమైన వారిని విజిట్ చేయకుండా సెంటర్స్ నడవకపోయినా పట్టించుకోదని ఆరోపణలు కోడై కోస్తున్నాయి. ప్రాజెక్టు పరిధిలో ఒక సెక్కార్కు అనుకూలంగా నడుచుకుంటుందని, మిగతా సెక్టర్ వాళ్లని వేధింపులు గురి చేస్తుందని ఆరోపిస్తున్నారు అసలే చాలీ చాలని జీతాలతో కడుపు నింపుకుంటున్న జీవనం సాగిస్తున్న అంగన్వాడిలపై కక్షపూరితమైన ధోరణిలో అంగన్వాడిలను కొంతమందికి జీతాలు కట్ చేసి వారి కడుపు కొట్టింద ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల అంతా పని చేసినజీతాలు కట్ చేస్తే వారి కుటుంబాలు ఎలా నడుస్తుందని తీవ్ర ఆందోళనలకు గురవుతున్నాయి. కొంతమంది టార్గెట్‌గా చేసి టర్మినేషన్ పెట్టి తొలగించాని ప్రయత్నం చేస్తుందని, తొలగించి స్థానంలో కొత్తవారి ని తీసుకొని తాను లబ్ది పొందాలని ప్రయత్నా లు చేస్తుందని విజిట్ చేసే సమయంలో నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ, దురుసుగా ప్రవర్తిస్తుందని ఆ అధికారి ప్రవర్తన వలన మానసిక శోభకు గురవుతున్నామని వేధింపు లు, ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యే శరణమంటున్నారు. ఏదైనా అంగన్‌వాడిలకు జరగరానిది జరిగితే పూర్తి బాధ్యత అధికారి వహిస్తుందా అని ప్రశ్నిస్తున్నారు. ఒక అధికారి అందరిని సమానంగా చూసుకొని న్యాయంచేయాల్సింది పోయి వేధింపులు గురి చేయడం సరైంది కాదని అంగన్‌వాడి సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఐసిడిఎస్ కార్యాలయం ఆదోని నియోజకవర్గంలో ఉండేది. నియోజకవర్గ పునర్విభజన అయిన తరువాత దేవనకొండ మండలం ఆలూరు నియోజకవర్గంలో కలిసిపోయింది. దీంతో ప్రభుత్వ అధికారుల విధులు ఆరుమండలాలకు విధులు నిర్వహించే బాధ్యత భారమవుతుందని, ప్రభుత్వం గుర్తించి ఐసిడిఎస్ కార్యాలయాన్ని 4మండలాలకు ఒక సెక్టార్, ఆస్పరి దేవనకొండ మండలాలు కలిసి ఒక సెక్టార్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. అందులోభాగంగా, అధికారికి రెండు మండలాల విధులు నిర్వహించడంలో సులభతరం అయ్యాయి. తప్పనిసరిగా రోజు వారి విధుల్లోభాగంగా, ఏదో ఒక సెంటర్ సెక్టార్ అధికారి విజిట్ చేస్తారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అధికారిపై చర్యలుతీసుకోవాలి – ఏఐటీయూసీ**

: కిందిస్థాయి సిబ్బందిపై కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతున్న అధికారిపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి కోరారు. లేనిపక్షంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కూడా కూటమి ప్రభుత్వం కుల గణన చేపట్టాలి

నంద్యాల డి సి సి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం అని నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినందుకు ఎవరు జనాభా ఎంత ఉందో కులగణన ద్వారా తేటతెల్లమైపోయింది అని ఈ దేశానికి ఒక ఆదర్శంగా మనం భావించాలని దేశంలో కూడా ప్రధాన నరేంద్ర మోడీ కుల గణన చేపట్టాలని ఈ దేశంలో చెట్లకు జంతువులకు పశువులకు లెక్కలు ఉన్నాయి గాని దేశంలో సగానికి పైగా ఉన్నటువంటి బీసీల లెక్కలు లేకపోవడంతో అన్ని రంగాల్లో విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు తీవ్రంగా వెనకబడ్డారని ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ తీసుకొని ఆంధ్రప్రదేశ్లో కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశమన్నారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని కుల గణన చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని నమ్ముతున్నామని, ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య తేల్చాలని,కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో లెక్కలు తీయాలన్నారు .గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారన్నారు . బీజేపీ డైరెక్షన్ లోనే సర్వే రిపోర్టు బయటకు పోక్కకుండా కుట్ర చేశారని,ఇక దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. – రిజర్వేషన్లు రద్దుకు కుట్ర అని బీజేపీ తప్పు దారి పట్టిస్తోందన్నారు.బీజేపీ ఉచ్చులో పడవద్దని వెంటనే ఏపీలో కూడా కులగణన చేపట్టాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నామన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పఠాన్ అభిబ్ ఖాన్ నంద్యాల పార్లమెంట్ డిసిసి ఉపాధ్యక్షులు బాలస్వామి పాల్గొన్నారు

# ఎస్సి కాలనీ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలి



**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలోని ఎస్సి కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను వెంగళాంపల్లె మెయిన్ పాఠశాల యందు కలుపుతున్నట్లు ప్రభుత్వం ప్రతిపాదన చేయడం దారుణమని ఎస్సి కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు పాఠశాలకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 28 సంవత్సరాల నుండి కెఈకె నగర్ ఎస్సి కాలనీలో ఎలిమెంటరీ పాఠశాలను నిర్మించబడి కొనసాగిస్తున్నారని, కాని అణగారిన వర్గాల కోసం ఏర్పడిన ప్రభుత్వంగా భావిస్తున్నా ప్రభుత్వానికి ఎస్సి కాలనీలో పాఠశాల ఉండటం ఇష్టం లేదా అని ఎస్సి కాలనీ ప్రజలు వాపోయారు. ఒకవేళ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల గ్రామంలో రెండు వర్గాలుగా ఏర్పడి గ్రామంలో కక్ష్యలు జరిగేందుకు ఆస్కారం ఉందని, కావున పాఠశాలను మెయిన్ పాఠశాలలో కలపడం గ్రామస్తులందరం వ్యతిరేకిస్తున్నామన్నారు. కావున జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వివాదస్పదమైన నిర్ణయాలు లేకుండా, గ్రామంలో ఎటువంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా గ్రామాన్ని కాపాడాలని, ఎస్సి కాలనీ పాఠశాలను మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సి కాలనీ ప్రజలు నాగమద్దులు, శీలయ్య, రాజయ్య, రమాదేవి, దస్తగిరమ్మ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మూగ విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల అయ్యలూరు మెట్ట వద్ద గల నవజీవన్ చెవిటి, మూగ పిల్లల పాఠశాల విద్యార్థుల సహాయార్థం స్కూల్ కిట్లను నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పిలుపు మేరకు నూతన సంవత్సర వేడుకలకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు పూలదండలు, బొకే సంచాళ్లు లాంటివి లేకుండా పేద పిల్లలకు అవసరమయ్యే పుస్తకాలు, పలకలు, స్కూల్ సామాగ్రి అందజేయాలనే పిలుపు మేరకు స్వచ్ఛందంగా ప్రజలు అందజేశారు. ఇందులో భాగంగా ప్రజలు ఇచ్చిన స్కూల్ సామాగ్రిని నవజీవన్ చెవిటి, మూగ పిల్లల పాఠశాలల విద్యార్థులకు ఫిరోజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మహబూబ్‌బాష మాట్లాడుతూ పాఠశాలలో చదివే చెవిటి, మూగ పిల్లలకు స్కూల్ సామాగ్రిని అందజేయడం చాలా సంతోషకరమని, అందుకు మంత్రి ఫరూక్‌కు, ఎన్ఎండీ ఫిరోజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది వినయ్‌కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




పాఠశాలకు స్కూల్ కిట్లను అందజేస్తున్న ఎన్ఎండీ ఫిరోజ్

# సూగూరులో దేవర ఉత్సవాలు



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఊరు దేవర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలు మారెమ్మవ్వ, దేవమ్మవ్వ, కర్రెమ్మవ్వ, సుంకలమ్మవ్వ దేవతలకు అర్ధరాత్రి నుంచి ఆకుపూజ, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి వస్త్రాలను, ఆభరణాలను అలంకరించి పూజారులు పూజలు చేశారు. అనంతరం భక్తులు నైవేద్యాలను సమర్పించి పూర్ణ కుంభాలతో అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు. గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, లక్ష్మయ్య, ఉప సర్పంచు నూకరాజు, ఎంపిటీసీ హనుమంతు, టీడీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, పాండు, శేఖర్, బోజప్ప, రవి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రమ సస్పెన్షన్, ఉద్యోగం తొలగింపుపై జాయింట్ కలెక్టర్ విచారణ



జాయింట్ కలెక్టర్ ఇచ్చిన వివరణ చూపుతున్న సతీష్‌కుమార్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ టీచర్‌గా సతీష్‌కుమార్‌పై తప్పులు చేసి పనిష్‌మెంట్లు పొందిన టీచర్లు కలిసి టీచర్స్ జెఏసి, నంద్యాల పేరుతో ఒక అడ్రస్‌లేని ఫిర్యాదును చేయడం జరిగిందని తెలిపారు. సదరు తప్పుడు ఫిర్యాదు స్వీకరించి ఎలాంటి విచారణ చేయకుండానే సంజాయిషీ కోరకుండా వారికివారే తప్పుడు రిపోర్టు రాసుకుని సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేస్తున్నారని అక్రమంగా సస్పెండ్ చేసి ఉద్యోగం నుంచి తొలగించారని సతీష్ తెలిపారు. తప్పుడు మార్గాల్లో తనను సస్పెండ్ చేశారని తదుపరి ఉద్యోగం నుంచి తొలగించారని ఏపీ షెడ్యూల్ క్యాస్ట్ కమిషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పందించిన ఎస్సీ కమిషన్ పూర్తి అంశంలో విచారణ చేసి నివేదిక సమర్పించాలని నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌ను ఆదేశించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా కడప ఆర్‌జేడీ, కర్నూలు డీఈఓ, నంద్యాల డీఈఓ, నంద్యాల డిప్యూటీ ఈఓ ఈనెల 6న జరిగే విచారణకు అన్ని రికార్డులు తీసుకుని హాజరుకావాలని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ ఆదేశాలు జారీ చేశారు.

# నంద్యాల శనగ - 776 పంట క్షేత్ర దినోత్సవం



పులిమద్ది గ్రామంలో క్షేత్ర దినోత్సవంలో పాల్గొన్న రైతులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చెందిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రామకృష్ణరావ్, డాక్టర్ నీలిమ, డాక్టర్ శివరామకృష్ణ సంయుక్తంగా కలిసి నంద్యాల మండలంలో పులిమద్ది గ్రామంలో నంద్యాల శనగ-776 క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. అఖిలభారత సమన్వయ పరిశోధన సంస్థ ప్రణాళికలో భాగంగా శనగ పంట ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను 15మంది రైతులకు 15 ఎకరాలలో నంద్యాల శనగ 776 రకాన్ని రబీ 2024-25 పంట కాలంలో శనగ పంట ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను సాగు చేయించడం జరిగింది. ఈక్షేత్ర దినోత్సవంలో శాస్త్రవేత్తలు రైతులకు నంద్యాల శనగ 776 రకంలో మొక్కకు సుమారుగా 80నుంచి 90కాయలు వచ్చినట్లు రైతులు ఎక్కువగా సాగు చేస్తున్న శనగరంలో జెజి 11రకంలో కేవలం 30నుంచరి 40కాయలు మాత్రమే ఉన్నట్లు రైతులకు తెలిపారు. నంద్యాల శనగ 776 రకం ఎండు తెగులును సమర్థవంతంగా తట్టుకుని ఎకరానికి సుమారుగా 7-8 క్వింటాళ్లు, 10-12 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని అంతేకాకుండా పంటను మిషన్ కోతకు అనుకూలంగా ఉంటుందని రైతులకు తెలిపారు. కావున రైతులు శనగ పంటలో జెజి-11 రకానికి ప్రత్యామ్నాయంగా నంద్యాల శనగ రకాలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. నంద్యాల శనగ రకాల గురించి రైతు సేవ కేంద్రాల ద్వారా తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో పులిమద్ది రైతు సేవా కేంద్రం సురేష్, రైతులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన

## ఏఐటియుసి అనుబంధ సంఘాలు



తహశిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** కార్మిక వర్గానికి ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి హక్కులను కుదించడమే లేబర్ కోడ్ ముఖ్య ఉద్దేశ్యమని, లేబర్ కోడ్ అమలు తెచ్చి కార్మిక వర్గానికి కట్టు బానిసలుగా పనిచేయాలని, దోపిడిని మరింత భారం చేయబోతున్నదని, లేబర్‌కోడ్‌లను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధం అయితే కార్మికవర్గం నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని ఏఐటియుసి అనుబంద సంఘాల నాయకులు బి.మాధవస్వామి, యేసయ్య, రామాంజినేయులు, నాగమద్దయ్య, నాగరాజు, మక్బుల్, బాలరాజులు పిలుపునిచ్చారు. అనంతరం వెల్దుర్తి తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వెల్దుర్తి ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రత్నపల్లె, బోయిన్‌పల్లె, పుల్లగుమ్మి, కర్నూలు స్టాండ్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



స్థానిక బస్టాండ్‌లో నిసరన చేస్తున్న వామపక్ష నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని స్థానిక బస్టాండ్‌లో బుధవారం వామపక్ష నాయకులు నిరసన కార్యక్రమం చేశారు. సీపీఐ,సిపిఎం,కాంగ్రేస్ పార్టీల మండల కార్యదర్శులు మారెప్ప,వెంకటేశ్ అమానుల్లా మాట్లాడుతు కార్మిక చట్టాలను రద్దు చేసి నాలూగు లేబర్ కోడ్లకు కుదించి అమలు చేయబోతున్న బిజెపి ప్రభుత్వంపై మండి పడ్డారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి పార్లమెంట్‌లో అమోదించుకొని ఎప్పుడైన సాంకేతాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కార్మికులకు పిలునిచ్చారు. కార్మి కులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు,నాయకులు సమివుల్లా,బాషా, ఎరశురామ్,హమాలి సలీమ్,కురవ ఈరన్న పాల్గోన్నారు.

# అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్ళిన కంటైనర్



చెరువులోకి దూసుకెళ్ళిన కంటైనర్ (ఇన్‌సెట్‌లో) రోడ్డుపై బోల్తాపడిన హిటాచి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామస్టేజి సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై కంటైనర్ అదుపు తప్పి వెంగళాంపల్లె చెరువులోకి దూసుకెళ్ళిన ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసు కుంది. వివరాలలోకి వెళితే బెంగుళూర్ వైపు నుండి హైదరాబాద్ వైపు కంటైనర్‌పై హిటాచిని తీసుకెళ్తున్న సమయంలో వెంగళాంపల్లె గ్రామ స్టేజి వద్దకు చేరుకోగానే జాతీయ రహదారిపై అదుపుతప్పిన కంటైనర్ చెరువులోకి దూసుకెళ్ళ డంతో, కంటైనర్‌పై ఉన్న హిటాచీ రోడ్డుపై పడిపోయింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న హైవే పోలీసులు హిటాచిని తొలగించి ట్రాఫిక్‌కు నియంత్రిం చారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని హైవే పోలీసులు పేర్కొన్నారు.

# బీసి ఈడబ్ల్యూఎస్ లోన్ ఆన్‌లైన్ గడువు పొడగించాలి



మాట్లాడుతున్న జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ.నాగరాజుగౌడ్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** కేవలం ఏడు రోజుల గడువులోనే బీసి ఈడబ్ల్యుఎస్ లోన్లను దరఖాస్తు చేయాలని ప్రభుత్వం నోటిషికేషన్ ఇవ్వడంతో చాలా మందికి కులం సర్టిఫికేట్లు లేవని, వాటిని పొందడానికి దాదాపు వారం రోజులైనా సమయం పడుతుందని కావున ఆన్‌లైన్ గడువును పొడగించాలని జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ.నాగరాజుగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక ముక్తేశ్వరాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన వినియోగదారుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు ఎక్కడా కూడా నోటిఫికేషన్లు ఇవ్వలేదని, నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోమని ఏవేవి పథకాలు ఉంటాయో, ఎవ్వరు అర్హులు అనే విషయం కూడా పత్రికల ద్వారా తెలియజేయలేదన్నారు. కావున వెంటనే గడువు కాలాన్ని 7వ తేదిగా ప్రభుత్వం ప్రకటించింది తిరిగి పది రోజులపాటు ఆన్‌లైన్‌లో బీసి ఈడబ్ల్యుఎస్ నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడానికి గడువు కాలం తొలగిస్తూ బ్యాంకర్ల ద్వారా, ప్రజాప్రతినిధుల ప్రేరణ లేకుండా నిరుద్యోగులకు రుణాలు మంజూరు చేయుటకు బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# గిరిజనుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ -ఎమ్మెల్యే


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

కొత్తపల్లి, మేజర్‌న్యూస్ : గిరిజన గూడెంలలో నివాసం ఉంటున్న చెంచు గిరిజనుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. బుధవారం మండలంలోని శివపురం చెంచుగూడెంలో దాదాపు రూ.55 లక్షలతో మంజూరైన హెల్త్‌సెంటర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే గిత్త భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గూడెంల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం అందజేసే ప్రతి పథకాలు గిరిజనులకు అందాలని అన్నారు. గిరిజనులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ హెల్త్ సెంటర్ భవన నిర్మాణం పూర్తి అయితే వైద్య సేవలు ఇక్కడే చెంచులకు అందించవచ్చునని అన్నారు. గిరిజన గూడెంలలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం గ్రామీణ రహదారుల నిర్మాణానికి ఎన్నో నిధులు కేటాయించిందని అన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఐటీడీపి అధికారులు, మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి లింగస్వామి గౌడ్, మాంధ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, నాగేశ్వరరావు యాదవ్, బుచ్చిరెడ్డి, శివారెడ్డి, మల్లయ్య, సుధాకర్, రమణ, లింగన్న, రహీం ఖాన్, కృష్ణారెడ్డి, డాక్టర్ రాము, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, ఐటీడీపి అధికారులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన నగరపాలక కమీషనర్

కర్నూలు నగరం,మేజర్ న్యూస్ : జిల్లా నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. రవీంద్ర బాబు మర్యాదపూర్వ కంగా కలిశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీకి కమీషనర్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.


ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమీషనర్ రవీంద్రబాబు

# మార్కెటింగ్‌పై అవగాహన సదస్సు

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఎంట్రప్రెన్యూర్‌షిప్‌పై వర్క్‌షాప్ నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంట్రప్రెన్యూర్‌షిప్‌పై వర్క్‌షాప్ వ్యవస్థాపకులు శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏడు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్, మార్కెటింగ్ గురించి చాలా ఆసక్తికరమైన, విలువైన సమాచారాన్ని చెప్పారు. ఎలా పనిచేయాలో తెలుసుకోవడానికి ఇంటర్న్‌షిప్ ఉపయోగపడుతుందన్నారు. ఇది మాకు అనుభవాన్ని, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అందిస్తుందన్నారు. రామకృష్ణ కళాశాల మా కంపెనీకి ఉత్తమ భాగస్వామి అని ఆయన అన్నారు. ఆ రోజుల్లో కార్పొరేషన్ అనేది చాలా తక్కువ ప్రక్రియ కాని ఇప్పుడు అధునాతన సాంకేతికత కారణంగా పనులు సులభంగా, తక్కువ వ్యవధిలో జరుగుతున్నాయి. మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.

**శ్రీరామకృష్ణ విద్యాసంస్థల అధ్యాపకునికి ఎంఫిల్ డిగ్రీ ప్రధానం:** శ్రీరామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంతియాజ్ అహమ్మద్ అనే అధ్యాపకునికి కర్నూలులోని రాయలసీమ విశ్వవిద్యాలయంలో మేనేజ్‌మెంట్ డిపార్టుమెంట్ నుంచి ఎంఫిల్ డిగ్రీ ప్రధానం చేశారని కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. తమ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఇంతియాజ్ అహమ్మద్‌కు రాయలసీమలోని మేనేజ్‌మెంట్ అధిపతి విశ్వనాథరెడ్డి గైడెన్స్‌లో ఈ బ్యాంకింగ్ సర్వీసెస్‌పై అంశం మీద పరిశోధనకు గాను ఎంఫిల్ ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా అధ్యాపకుడు ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ తనకు గైడ్‌గా వ్యవహరించిన రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డిని అభినందనలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న ప్రతి ఒక్క అధ్యాపకులు తప్పకుండా పరిశోధనల్లో భాగం కావాలని అప్పుడు ప్రస్తుత పరిస్థితుల్లో రాణించగలరన్నారు. అనంతరం ఎంఫిల్ డిగ్రీ పొందిన ఇంతియాజ్‌ను సన్మానించారు.


ఇంతియాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# 143 జీవో రద్దుకై పోస్టుకార్డు ఉద్యమం


పోస్టు కార్డులను చూపుతున్న యూనియన్ నాయకులు

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : వైద్య, ఆరోగ్య శాఖలో గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన 143 జీవోను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడుకు పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్లు ఏపీ తెలుగునాడు మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన 143 జీవో వల్ల ఉద్యోగుల మిగులు పేరుతో అన్ని సూపర్ వైజరీ కేటర్లను, ఏఎన్ఎంలను రీడిప్లోయిమెంట్ పేరుతో ఉద్యోగుల కుదింపు కారణంగా 450 పైగా ఎంపీహెచ్ఈవో పోస్టులు, 1000 పైగా ఎంపీహెచ్ (ఎం)మరియు ఎంపీహెచ్ఎస్(ఫ్) పోస్టులు దాదాపు 350కిపైగా, పీహెచ్ఎన్ పోస్టులు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఎల్‌డీ కంప్యూటర్, ఎఫ్ఎన్‌వో వంటి అన్ని క్యాడర్లు దాదాపు 2000పైగా పోస్టులు రద్దు అవుతాయని నాగరాజు అన్నారు. భవిష్యత్తులో ఏఎన్ఎంలతో సహా అన్ని క్యాడర్లకు ప్రమోషన్లు ఉండవని అన్నారు.జనాభా ప్రాతిపదికన ఉద్యోగుల సంఖ్య పెంచాలని అన్నారు. కానీ 143 జీవో వల్ల ఉద్యోగాలు రద్దు అవుతాయని అన్నారు. అంతే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవోను అమలు చేయడం వల్ల ప్రస్తుత ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఏలాగైనా ఈజీవో అమలు చేయాలని సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ రోజుకు ఒక రకంగా సర్క్యులర్ ఇస్తూ ఉద్యోగులకు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జీవో రద్దుకై చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ జీవో రద్దుకై వైద్య ఆరోగ్య శాఖలోని ప్రతి ఉద్యోగి సీఎంకు పోస్టుకార్డు రాయాలని యూనియన్ పిలుపునిచ్చిందని అన్నారు. ఈనెల 10 తేదీ వరకు పోస్టుకార్డు ఉద్యమం కొనసాగాలని, ప్రభుత్వం స్పందించకుంటే భారీ స్థాయిలో ఉద్యమాలు చేపట్టాతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే ప్రమాదాలు

**- సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ శాంతికుమారి**


మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ : రోడ్డు భద్రతా జాగ్రత్తలు పాటించకపోవడం,అవగాహన లేకపోవడం,ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె. వెంకటేశ్వర్లు,డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ శాంతికుమారిలు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం ఆసుపత్రి నందు ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ నందు రవాణా శాఖ జాతీయ రహదారి భద్రత భాగంగా ఆసుపత్రికి ఎన్నో యాక్సిడెంట్ కేసులు వస్తున్నాయని ఆ కేసులకు మేము మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ శాంతికుమారి మాట్లాడుతూ రోడ్డుపై డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్ సేఫ్టీకి సంబంధించిన సీటు బెల్ట్ మరియు హెల్మెట్ తప్పకుండ పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డా. వెంకటేశ్వరరావు,డిఎంహెచ్ఒ డా. శాంతికళ,ఆర్డీఓ భరత్ చౌహాన్,ట్రాఫిక్ ఇంచార్జ్ డిఎస్పీ మన్సురుద్దీన్,డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డా భాస్కర్‌రెడ్డి,ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులను పరిశుభ్రంగా ఉంచాలి

**:- నగరపాలక కమీషనర్ ఎస్ రవీంద్రబాబు**


పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న అధికారులు

కర్నూలు నగరం,మేజర్ న్యూస్ : నగరంలో రహదారులతో పాటు ఇరువైపుల పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక కమీషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 19వ వార్డు జోహరాపురం రహదారి,చంద్రశేఖర్ నగర్,సరస్వతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పలు రహదారి,మురుగు కాలువల సమస్యల ప్రదేశాలను పరిశీలించారు. అంతకన్నా ముందు కొండ య్యగేట్,గాంధీనగర్, దర్గాపేట కాలనీల్లో పారిశుద్ధ్య పనులను కమీషనర్ పరిశీలించారు. అలాగే కొండారెడ్డిబురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రహదారులపై పరిశుభ్రత పనులను చేపట్టాక వెంటనే వ్యర్థాలను అక్కడి నుండి తరలించాలని సూచించారు. మురుగు కాలువల్లో పూడికతీత పనులు మరింత పకడ్బందీగా నిర్వహించాలని ఏకాలనీలో జాప్యం చేయకుండ చూడాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్ల వద్ద శుభ్రత పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్‌రెడ్డి,పారిశుద్ధ్య తనిఖీదారుడు హుస్సేన్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సూర్య నారాయణ స్వామి కళ్యాణోత్సవం


స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న స్వామీజీ,భక్తులు

కల్లూరు,మేజర్ న్యూస్ : శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయంలో 6వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు శ్రీ చాయా ఉషదేవి సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని సూర్య నారాయణస్వామి వారి కళ్యాణమును వీక్షించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి మహా మంగళారతి,మంత్ర పుష్పం,వేద స్వస్తి నిర్వహించారు. శ్రీ భగవతి కోలాట బృందంచే కోలాట ప్రదర్శన జరిగింది. అనంతరం భక్తాదులు అధిక సంఖ్యలో అన్నప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# సైబర్ క్రైంపై అవగాహణ కలిగి ఉండాలి : సిఐ మారుతి శంకర్

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : సైబర్ క్రైం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులు సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైం సీఐ మారుతి శంకర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వెలాసిటి జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు సహకారంతో విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ క్రైం నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబర్ క్రైం సీఐ మారుతి శంకర్ హాజరై మాట్లాడారు. సోషల్ మీడియా పట్ల, మహిళల భద్రత, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, తదితర నేరాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఓటీపీ,తదితర సున్నితమైన వివరాలను ఎవరితో పంచుకోకూడదని అన్నారు. రుణాల పేరుతో తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు అడిగినప్పుడు ఇవ్వకూడదని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను క్లిక్ చేయరాదని తెలిపారు. తల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని కోల్పోకుండా తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని, మంచిగా చదివి ఉన్నత స్థానంకు చేరుకోవాలని అన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ మారుతి శంకర్





# నిరుపయోగంగా మారిన వైద్యాధికారిణి నివాస భవనం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వా కార్యాలయాల్లో ఉన్నతాధి కారూలుగా విధులు నిర్వహిస్తున్నటు వంటి ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఉద్దేశంతో స్థానిక నివాస భవనాలకు గాను ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నివాస భవనాలు నిర్మిస్తే భవనంలో ఆ అధికారి నివాసం లేక పట్టణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. అయితే అధికారుల కోసం నిర్మించిన భవనాలలో అధికారి నివాసం లేక పోవడంతో కొన్ని సంవత్సరాలుగా తర్వాత అవి నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. దీంతో ప్రభుత్వ అధికారుల కోసం నిర్మించిన ప్రభుత్వ గృహాలు వారు నివాసాలు లేక... ఉపయోగించక దిష్టి బొమ్మల్లా తయారవుతున్నాయి ముఖ్యంగా మండల కేంద్రమ్కైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. అయితే సిబ్బంది తో పాటు వైద్యాదికార ణి కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి వసతి గృహాలను ఏర్పా టు చేశారు. వైద్యాదికారి నివా సం భవనం కోసం 1995వ సంవత్సరంలో అప్పటి పురపా లక శాఖా మాత్యులు మాజీ మంత్రి దివంగత మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి చేతులు మీ దుగా భవనంను ప్రారంభిం చారు. అయితే భవనం ప్రారం భించినప్పటి నాటి నుండి నేటి వరకు ఆ భవనంలో వైద్యాధికారలు నివాసం లేక పోవడంతో భవనం నిరుపయోగంగా మారడమే కాకుండా శిథిలా వస్థకు చేరుకున్నాయి. అలాగే మరోక భవనం కూడా శిథిలావస్థకు చేరుకుంది. ఈ.భవనం కేవలం సభ సమావేశాలకు మాత్రం ఉపయోగించికుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలను ప్రభుత్వ కార్యాలయాలను ఉన్నతాధికారులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం జిల్లా అధికారులు చర్యలు చేపట్టి అధికారుల కోసం కేటాయించిన గృహాలలో వారు నివాసం ఉంటూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని పలువురు గ్రామస్తులు ప్రభుత్వాన్ని అధికారులకు వినతి చేస్తున్నామని అన్నారు.

## కలెక్టర్, ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన
# విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా నూతనంగా ఎంపికైన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజకుమారిని, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే డీఆర్వో రాము నాయక్‌ను, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణిలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలని, ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాన్ని, ఆరాచకాలపై అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారికి వస్తున్నటువంటి అన్ని ప్రభుత్వ పథకాలను తెలియజేసి, వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. నూతన మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం నాగనవీన్, బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్‌బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, మురళీలు కలెక్టర్, ఎస్పీలను కలిశారు.




కలెక్టర్, ఎస్పీలను కలిసిన మానిటరింగ్ కమిటీ సభ్యులు

# గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారు చేయండి

- జడ్పీ సీఈఓ జి. నాసర రెడ్డి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ జి. నాసర రెడ్డి ఎంపీడీవోలకు, పంచాయతీ కార్యదర్శులుకు సూచించారు. బుధవారం జడ్పీ సీఈఓ, ఉప ముఖ్యకార్య నిర్వహణ అధికారి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్ మినీ సమావేశ భవనం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిఈఓ జి. నాసర రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా యందు 22 మండలాలలో 28 గ్రామ పంచాయతీలను పి.ఎం.ఏ.జి.వై పథకము క్రింద ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక చేయబడిన గ్రామపంచాయతీకి రూ.20.00 లక్షల రూపాయలు గ్రాంటు పి. ఎం. ఏ.జి.వై పథకము క్రింద మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎంపిక చేయబడిన గ్రామ పంచాయతీల యందు సర్వే చేసి గ్రామానికి అవసరమైన పనులను గ్రామ సభ ద్వారా గుర్తించి గ్రామ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసి పంపినట్లయితే జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ మంజూరు చేస్తారన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు నోడల్ ఆఫీసర్ గా ఈ పథకానికి వ్యవహరిస్తారని తెలిపారు. రెండు రోజులలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసి పంపాలని తెలిపారు.



# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**డోన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు తప్పని సరిగా రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్రవాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతి కుమార్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డోన్ ఎంవిఐ టి.క్రాంతికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించడంతోపాటు ద్విచక్రవాహనాలను నడిపే సమయంలో హెల్మెట్ వాడకం, త్రిపుల్ రైడింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి ప్రమాదాల ప్రధాన కారణాలు, రోడ్డు ప్రమాదాల నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు.




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డోన్ ఎంవిఐ టి.క్రాంతికుమార్

# వేసవిలో నీటి కొరత రాకుండా ఏర్పాట్లు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో నీటి కొరత ఏర్పడకుండా, నీటి సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో చేతి పంపు బోర్లు సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే దిశగా మండలానికి కొత్తగా 10 చేతి పంపు బోర్లు హెడ్‌సెట్లు, 120 పైపులు, కడ్డీలు ముందస్తుగా మండలానికి తెచ్చినట్లు ఆయన అన్నారు. ఏ సమస్య వచ్చిన పరిష్కారం చేస్తామని, నీటి సమస్య రాకుండా చూస్తామని అన్నారు.




మండల అభివృద్ధి కార్యాలయానికి చేరుకున్న చేతిపంపు పైపులు, కడ్డీలు, సామాగ్రి

# వలస కార్మికుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

**పత్తికొండ, మేజర్‌న్యూస్ :** వలస కార్మికుల పిల్లలకు వన్ నేషన్ తరహాలో ఉచిత విద్యను అందించాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బోయ క్రాంతి నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, వలస కార్మికుల పిల్లలకు పని ప్రదేశంలో విద్యను అందించాలని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ మర్యాద పూర్వకంగా కలిసి కోరినట్లు తెలిపారు. భారత రాజ్యాంగంలోని అర్టికల్ 21ఏ ప్రకారం 6నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికి విద్యా హక్కును అందించాలని హామీ ఇస్తుందన్నారు. వలస కార్మికుల పిల్లలకు వారి పని ప్రదేశాల్లో విద్యను అందించడం విద్యా హక్కు నిర్ధారించడమే కాకుండా మన దేశం యొక్క సమగ్ర అభివృద్ధికి దోహద పడుతుందన్నారు.



విద్యాశాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్యం ముందునుంచే కార్మిక వర్గం పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం రద్దు చేసిందని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏఐటీయుసీ మండల కార్య దర్శి కృష్ణమూర్తిలు కేంద్రప్రభుత్వంపై ఆరోపించా రు. బుధవారం కేంద్ర కార్మిక సంఘం పిలుపుమేరకు ఏఐటీయుసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలియజేసి కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పారిశ్రామిక వర్గాలకు పెద్దపీఠ వేసి కార్మిక వర్గాలను, శ్రమ జీవుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. సామాజిక భద్రత, వృత్తి, ఆహారం, పని పరిస్థితుల కోడ్‌లను ఆమోదించిందని రెండు రోజుల్లో రాష్ట్రపతి ఆమోద ముద్ర పొంది ఎప్పుడైన కోడ్ బిల్లులను అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. కార్మిక వర్గానికి ప్రస్తుతం ఉన్న కొద్దిపాటి హక్కులను కుదించడమే లేబర్ కోడ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలు అమలు జరిగితే తిరుగుబాటు జరుగుతాయని హెచ్చరించారు. కావున తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, సీపీఐ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందు, రామయ్య, మల్లికార్జున, వీరశేఖర్, పాండు, రంగస్వామి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




నిరసన తెలియజేస్తున్న కార్మిక సంఘం నాయకులు

సూర్య
గురువారం | 06 ఫిబ్రవరి 2025

## కృష్ణగిరి పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం సాయంత్రం ఆకస్మీకంగా తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా పోలీస స్టేషన్ పరిదిలోని రికార్డులను పరిశీలించారు. మండలం లోని రౌడీషీట్‌లను అలాగే ఫ్యాక్షన్ గ్రామాల గురించి ఆరాతీశారు.నేరస్తుల పై అప్రమత్తంగా ఉంటూ వారి పై గట్టి నిఘాను పెట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సిఐ మధుసూదన్‌రావు,ఎస్సై కె.మల్లికార్జున ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

**ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలనిముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడును ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలోబుధవారం సీఎంనారా చంద్ర బాబునాయుడును కలిసి ఆళ్లగడ్డ అభివృద్ధి మరియు సమస్యల గురించి మాట్లాడడం జరి గిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆళ్లగడ్డ తాలూకాలో నిరుద్యోగ యువతీ యువకు లు ఎవరు ఉండకుండా చూసుకుంటానన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు కచ్చితంగా రాబోయే కాలంలో ఆళ్లగడ్డకు పరిశ్రమలు తీసుకొని వస్తానని ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ యువకులు ఎవరూ లేకుండా చూసు కుంటారని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఆళ్లగడ్డలో జరిగే అభివృద్ధి గురించి, సమస్యల గురించి ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని తెలిపారు.

## కొత్తకోటలో పొలం పిలుస్తుంది




**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలపరిధి లోని కొత్తకోట,ఈర్లదిన్నె గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమమును రైతుభరోసా సేవా కేంద్రాల్లో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవ సాయ అధికారి మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్‌సీజన్లో చేసుకోవాల్సిన వ్యవసాయ పద్ధతులగురించి వివరించారు.భూసార పరీక్షల విధానాన్ని,తెలియజేశారు.వేసవి దుక్కులు, గురించి తెలుపుతూ రబీ సీజన్ పంటలకు ఈ కేవైసీని పూర్తి చేసుకోవాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవో హిమబిందు, ఎంపిఓలు చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు మరియు రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె పట్టణంలో ఫాగింగ్



**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలో పలు కాలనీల్లో ఫాగింగ్ నిర్వ హించారు. పట్టణంలో దోమల నివారణ కోసం ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో దోమల నివారణ కోసం ఈ కార్యక్రమా న్ని చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత డ్రైనేజీలు చెత్తాచెదారం లేకుండా పట్టణం అంతా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచ డానికి ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారు.

## ప్రతి రైతుకు యూనిక్ ఐడి తప్పని సరి

**దేవనకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రతి రైతు యునిక్ ఐడి తప్పని సరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు.మండల ఫరిదిలోని పల్లెదొడ్డి గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన బుదవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 23వేల మంది రైతులు ఫార్మర్ యునిక్ ఐడి (రైతు కార్డు)కొరకు ఆన్‌లైన్ నందు నమోదు చేసుకోవాలని కాబట్టి ఆయా గ్రామాల రైతులు తమ ఆధార్ కార్డు,పట్టాదారు పాసుపుస్తకం,బ్యాంకు అకౌంట్‌తో పాటు మీ యొక్క మొబైల్ నంబరుతో ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాలలోనే వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రైతులు యునిక్ ఐడి నమోదు చేసుకోకపోతే ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలకు అనర్హులుగా ఉంటారని పేర్కొన్నారు.కాబట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే యునిక్ ఐడి కొరకు నమోదు చేసుకోవాలని కోరారు.ఎఇఒ అబ్దుల్,విఎఎ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం

**పాములపాడు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగిం దని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపులను అంబేద్కర్ విగ్రహం ఎదుట దగ్ధం చేశారు. నాయకులు నరసింహ నాయక్ బాలయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతాంగానికి వ్యవసాయ కూలీలకు కార్మికులకు ఏమాత్రం ఉపయోగం పడట్లుగా లేదని ఈ బడ్జెట్ ని రైతు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు రైతు సంఘం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు స్వామినాథన్ సిఫారసు మేరకు అన్ని పంటలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రంగస్వామి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓత్తిడితో కూడిన జీవితంతోనే గుండెపోటు ప్రమాదం

**-ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డా. సుజాత**




సమావేశంలో ప్రసంగిస్తున్న సూపరిండెంట్ డా. సుజాత

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** మానసిక, సామాజికఒత్తిడితో కూడిన జీవితం గుండెపోటుకు కారణమని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డా.సుజాతఅన్నారు.ఆళ్లగడ ప్రభుత్వాసుపత్రిలో గుండెకు సంబంధి ంచి బుధవారం సైమి(ఎస్టి ఎలెవేషన్ మైయో కార్డియల్ ఇన్ ఫ్రాక్ష న్)పై వైద్య సిబ్బంది, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా డా. సుజాత మాట్లాడుతూ మయోకార్డియల్ ఇన్ ఫ్రాక్షన్అనేది గుండె కండరములకు రక్తసరఫరా తగ్గడం వల్ల సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో ఇది సర్వ సాధారణముగా ఉండే సమస్య అంటూ ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యే సమస్యల్లో ఇది మొదటిగా భావించవచ్చునన్నారు. ప్రభుత్వం మొదలు పెట్టిన స్టేమీ యాప్ ద్వారా కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల్లోని వైద్యులను ఫోన్ ద్వారా సమన్వయం చేస్తూ తగిన సూచనలు,సల హాలు అందిస్తున్నారన్నారు. అవసరమైన చోట ఎలాక్సిమ్ అనే రూ.45వేల విలువల ఇంజక్షన్ ను ప్రజలందరికి ఉచితంగా అంద చేస్తున్నారన్నారు. లక్షణాలు కనిపించిన ఆరుగంటలలోపు ఇంజక్షన్ ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికి ఆళ్లగడ్డ ప్రభు త్వాసుపత్రిలో 15మందికి ఇంజక్షన్ అందించి ప్రాణాలు కాపాడా మన్నారు. సూపరిండెంట్ గా తాను, సైమీ నోడల్ అధికారి ఆర్. శబరీష్ నేతృత్వంలో 15మందికి ఇంజక్షన్ అందజేసి ప్రాణాలను కాపాడినట్లు ఆమె వివరించారు.ధూమపానం, అనారోగ్యకరమైన ఆహారం, అధికరక్తపోటు గుండెపోటు కారణాలని డా. సుజాత తెలి పారు. రక్తపోటు ఉంటే గుండె ఎక్కువగా పనిచేయడానికి ఒత్తిడి చేయడంతో పాటు ధమనులను దెబ్బతీసి ఎడమ జఠరికను చిక్కగా చేస్తుందన్నారు. తక్కువ సాంద్రత కలిగిన లిప్రోప్రోటీన్ కొలెస్ట్రాల్, చెడుకొలెస్ట్రాల్‌తోధమనులను చురుకుగా చేస్తాయన్నారు. అధికంగా రక్తంలో చక్కెరస్థాయిలు (మధుమేహం) గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయన్నారు. ఊబకాయం అధికరక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ మధుదేహంతో ముడిపడిఉంటుందన్నారు. 45 సంవత్సరాలు పై బడిన పురుషులు 55 సంవత్సరాలు పైబడిన మహిళలు గుండెపో టుకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. మద్యం సేవించే వారు గుండెపోటు ప్రమాదానికి గుయ్యే అవకాశాలున్నా యన్నారు. వైద్యుల సూచనలు పాటించి ఒత్తిడిలేని జీవితంతో ఆరో గ్యకరమైన జీవితాన్ని సాగించాలని డా. సుజాత సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు శబరిష్, తిరుపేలయ్య, షబ్నం, రాజ్యలక్ష్మి,భాష, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న వెలుగు సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన తెలుగు యువత నాయకులు




ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న తెలుగుయువత నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వెలుగు సిబ్బంది ఏపీఎం, సీసీ, బుక్ కీపర్లపై విచారణ జరిపి చర్య లు తీసుకోవాలని మండల తెలుగుయువత అధ్యక్షుడు రంగస్వామి నాయుడు సందీప్ నాయుడు , జయపాల్, టీఎన్ఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు నాగరాజు కోరారు. బుధవారం ఎమ్మెల్యే జయనాగేశ్వం రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఏపీఎం, సీసీల ప్రోద్బలంతో మండలంలోని కొందరు బుక్ కీపర్లుపొదుపు గ్రూపుల సభ్యులకు తెలియకుండా అవినీతికి పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. పొదుపులు గ్రూపు సభ్యుల కోసం ప్రభుత్వం ఇచ్చే స్త్రీనిధి నిధులను కొందరు బుక్ కీపర్లు సంఘాలలో ఉన్న సభ్యుల పేర్ల పై నగదు తీసుకొని బయట వ్యక్తులకు ఐదురుపాలయ నుంచి పది రుపాయల వడ్డీలకు ఇచ్చి అక్రమంగా సంపాదిస్తున్నారని వారు అన్నారు. అప్పుమాత్రం పొదు పు గ్రూపు సభ్యుల పై ఉంటాయి కాని నగదు మాత్రం కొందరు బుక్ కీపర్లు అధిక వడ్డీకు ఇచ్చి లాభపడుతున్నారని వారన్నారు. వీటి అన్నిటికి పై అధికారుల సహాకారం ఉందన్నారు. గోనెగండ్లలో నే 410 పొదుపు గ్రూపులు ఉంటే అందులోని పొదుపు లీడర్లలను అనుకూలంగా మార్చుకొని ఈ అవినీతి కి పాల్పడుతున్నారని తెలిపారు. ఒక్కొక్క పొదులు మహిళకు ప్రభుత్వం ఒక రుపాయి వడ్డీ కింద రూ.1లక్ష ఇస్తుంది అయితే అవసరం లేని వారి సభ్యుల వారి పేర్లు సంతకాలను పోర్జరీ చేసి వారి పేరుపై నగదు తీసుకుం టున్నారని వారు ఆరోపించారు. కావున ఎమ్మెల్యే సదరు విచారణ జరిపి అవినీతికి పాల్పడుతున్న బుక్ కీపర్లపై తగు చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు ప్రభాకర్ నాయుడు , వినోద్ కుమార్ గౌడ్ , నరసింహుడు, మల్లేష్ పెదయ్య అంపన్న. మునిస్వామి ప్రభుదాస్ పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వంలో వైసిపి ఎమ్మెల్యే లకు గౌరవం లేదు

**చిప్పగిరి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చిప్పగిరిలో భోగేష్ గౌడ్ కుమార్తె వివాహ వేడుకల్లో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపి ప్రభుత్వంలో వైసీపీ ఎమ్మెల్యే లకు గౌరవం లేదని ఒక్క రూపాయి కూడా ఎమ్మెల్యేలకు అభివృద్ధి నిమిత్తం ముఖ్యమంత్రి కేటాయించడం లేదన్నారు.అలాగే ఎమ్మెల్యే గా గెలిచినా ఓడిన వారికి ఇంచార్జ్ అంటూ నిధులు కేటాయి స్తు న్నారనిఅన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మారయ్య, లోకనాథ్, మల్లికార్జున, ఓబులేసు లు పాల్గొన్నారు.



పెళ్లి వేడుకల్లో ఎమ్మెల్యే విరుపాక్షి

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:**
కార్మికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి రాజు, ఏఐటియుసి మండల కార్యదర్శి మాధవస్వామిలు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో బుధవారం కార్మిక సంఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం ముందు నుంచి కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్ లోను ఎక్కడా కూడా చర్చ జరగకుండా 2019లో వేతనాల కోడ్‌ను, 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతకోడ్, వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్‌లను ఆమోదించిందన్నారు. దీనిని కార్మికులంతా వ్యతిరేకించారు. అందుకు దేశవ్యాప్తంగా భారీగా నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు మోటార్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు, సభ్యులు పాల్గొన్నారు.

## 15లీటర్ల నాటుసారా స్వాధీనం

**2వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోకి కలచట్ల గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం లోని కొండల్లో దాడులు నిర్వహించి 15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, సారాకు వినియోగించే 2వేల లీటర్ల బెల్లం ఊటను ద్వంసం చేసినట్లు ఎస్సై మధుసూద న్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గ్రామాల్లో ఎవ్వరైనాసరే నాటుసారా ను విక్రయించినా, సారాను తయారు చేసినా, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఉపేక్షించేందిలేదని, వారిపై పోలీసు ట్రీట్‌మెంట్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# వెల్దుర్తి పోలీసుస్టేషన్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పి

**వెల్దుర్తి,వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** కర్నూలు జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్‌బుధవారం వెల్దుర్తి పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసులపై ఆరా తీసి, రికార్డులను పరిశీలించారు. పోలీసుస్టేషన్‌కు గత ప్రభుత్వంలో ప్రతి పోలీసుస్టేషన్‌కు టూవీలర్ వెహికల్ ఇవ్వగా అదిమూలన వేయడంతో ఆ స్కూటర్‌ని ఎస్పి పరిశీలించగా, ఎంతకూ స్టార్ట్ కాకపోవడంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతి పోలీసుస్టేషన్‌కు నెలకు 25 లీటర్ల పెట్రోల్ ప్రభుత్వం భరిస్తుంది కదా అని ఆరా తీశారు. పోలీసుస్టేషన్ చుట్టూ గ్రౌండ్‌ను పరిశీలించారు. పోలీసు స్టేషన్‌లోఉన్న వివిధ కేసులకు సంబందించిన టూవీలర్ బైక్‌లు, కార్లు, ఆటోలను చూసి త్వరగా వీటి సమస్యలను పరిష్కరించి స్టేషన్‌లో ఉన్న వాహనాలను ఖాళీ చేయించాలని పోలీసు అధికారులకు ఆదేశిం చారు. విధుల్లో సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిం చారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పి

పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాల ని, పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. వెల్దుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మధుసూదన్‌రావు, ఎస్సై అశోక్, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ సుకుమార్, హెడ్‌కానిస్టేబుల్ రాముడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట.. ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**పాములపాడు, మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యానికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య అన్నారు బుధవారం మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో 55 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న హెల్త్ సెంటర్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగానికి బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు విడుదల చేస్తుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి, మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, ఆదిరెడ్డి, మోహన్ గౌడ్, రాయపాటి గోవిందు, బండ్లమూరి వెంకటేశ్వరరావు, లింగాల సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి,రామ సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు నమ్మకంగా ఉంటారని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో అనుకూల దృక్పథం కలిగి సత్సంబంధాలు పెంచుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, కిందిస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుని ప్రభుత్వం జారీ చేస్తున్న సర్వీసులను మెరుగైన రీతిలో ప్రజలకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వపరంగా ఏదేని అంశం తనకు సంబంధించినది కాదని తోసిపుచ్చకుండా ప్రజలకు ఏ రీతిలో సర్వీసులు అందించ గలమో ఆలోచించి మానవతా దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా, సహ ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బంది ఉన్నతాధికారులతో సత్సంబంధాలు కలిగి విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ తమ అభిప్రాయాన్ని వెళ్లబుచ్చారు. అనంతరం లైఫ్‌కోచ్



లైఫ్‌కోచ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ రాంబాబును సన్మానిస్తున్న దృశ్యం

అండ్ మోటివేషన్ స్పీకర్ డాక్టర్ రాంబాబు మానసిక ఒత్తిడి, శారీరక వత్తిడి తగ్గించుకునే అంశాలపై క్షున్నంగా వివరించారు. క్షమించే గుణం, కృతజ్ఞతా భావం, ఆహారపు అలవాట్లు, ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉంటే ఒత్తిడికి గురికావాల్సిన ఆవశ్యకత ఏర్పడదన్నారు.

# రచ్చుమర్రి చోరీ కేసు ఛేదించిన పోలీసులు

**– 40తులాల బంగారం, కేజీ వెండి, రూ.2,లక్షల 50వేలు నగదు స్వాధీనం**
**– చోరీ కేసులో నింధితుడు అరెస్టు – పోలీసులకు రివార్డులు**


స్వాధీనం చేసుకున్న బంగారం,నింధితుడితో పోలీసులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రచ్చుమర్రి గ్రామంలో జనవరి 18వ తేదిన అర్ధరాత్రి భారీ చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకొంది. బుధవారం పోలీసులు కేసు చేధించారు. డిఎస్పీ, ఎస్పిఓ ఉపేంద్ర బాబు, సిఐ రామాంజులు, ఎస్.ఐ విజయ్ కుమార్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రచ్చుమర్రి గ్రామానికి చెందిన మురారీ శేషాద్రి శెట్టి ఇంట్లో గత నెల 18,19వ తేదిలలో తీర్థయాత్రాల నిమిత్తం కుటుంబంతో కలిసి యాత్రాలకు వెళ్లారు. గత నెల 25వ తేదిన ఇంటికి వచ్చి చూడగా, దొంగతనం చేశారని మాధవరం పోలీస్‌స్టేషన్‌లో 20వ తేదిన ఫిర్యాదు చేశారు. మాధవరం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను పిలిపించి నేరస్థులతో వేలిముద్రలను సేకరించి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు స్పెషల్ టీంలుగా ఏర్పడి విచారణ చేపట్టారు. అదే గ్రామంలో ఉన్న వారే దొంగతనం చేసి ఉండవచ్చని అనుమానితులుగా కొంతమందిని విచారించి వేలిముద్రలను సేకరించారు. అదే గ్రామానికి చెందిన యువకుడు బోయ దండు నాగేంద్ర అనే యువకులు నేరం చేశాడని సమాచారం అందడంతో అతనిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు 45తులాల బంగారు, కేజీ వెండి, రూ.2లక్షల 50వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే దొంగతనం చేయడానికి ఉపయోగించిన స్క్రూడ్రైవర్, ఇనుక కడ్డీని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. దొంగలించిన ఆభరణాల విలువ రూ.32లక్షల 90వేలు, వెండి 10లక్షలు, రూ.2లక్షల 50వేలు, మొత్తం రూ.36లక్షల 40వేలు అంఛనా వేశారు. ఈ కేసును చేధించడంలో మంత్రాలయం సిఐ రామాంజులును, మాధవరం ఎస్.ఐ విజయ్‌కుమార్‌లు జిల్లా ఎస్పీ అభినందించారు. అలాగే పోలీస్ సిబ్బందిని, డిఎస్పీలకు ఎస్పీ రివార్డులను అందజేశారు. ఈ సందర్భండి డిఎస్పీ మాట్లాడుతూ, జల్సాల కోసమే యువకుడు చోరికి పాల్పడినట్లు తెలిపారు.

## ఫిబ్రవరి 13న జరిగే సదస్సును జయప్రదం చేయాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 13న జరిగే సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరశేఖర్, నారాయణలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, శ్రీరాములు, మండల అధ్యక్ష, కార్యదర్శులు దస్తగిరి, పెద్దహాల్తి సురేంద్ర, సీఐటీయు జిల్లా నాయకులు సిద్దయ్య గౌడ్, సంఘం నాయకులు నరసన్న, బుజ్జులు, శికామణి, తిరుపాల్, బ్రహ్మయ్య, బజారి, నరసింహులు, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరకలచెరువులో రీ సర్వే పనులను పరిశీలన

**పనులను పరిశీలించిన ఆర్డీఓ**

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలని ఎరకలచెరువు గ్రామం రీ సర్వే పనులను పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ పరిశీలించారు.అనంతరం ఆయన కృష్ణగిరి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.చంద్రశేఖర్ ,విఆర్‌ఓలు పాల్గొన్నారు.



# వాహనదారులకు లైసెన్స్ తప్పని సరి


వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ గంగాధర్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని సీఐ గంగాధర్ అన్నారు. బుధవారం సాయంత్రం గాజులదిన్నె ప్రాజెక్ట క్రాస్ రోడ్ దగ్గర వాహన తనిఖీ చేపట్టారు. వాహన దారుల దగ్గరు ఏఏ ధృవీకరణ పత్రాలు ఉన్నాయి ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేదా అని ప్రతి ఒక్కరి వాహనదారుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలలో ప్రయాణ చేసేటప్పుడు ఓవర్ లోడ్ ప్రమాదకం కావున అందులో ప్రయాణం చేయవద్దన్నారు. ప్రతి వాహనదారుడు తప్పక డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని సూచిం చారు. అలాగే వాహనాలలో ఏమైన అనుమతి లేని వస్తువులను రవాణా చేస్తున్నారా అనే అనుమానంతో కూడా వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం ప్రయాణికులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త మృతి


సోమప్ప (42)( ఫైల్ ఫోటో)

**సి.బెళగల్ క్రైమ్ ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో టీడీపీ కార్యకర్త గుండె పోటుతో మృతి చెందారు. పోలకల్ గ్రామానికి చెందిన ఉలిగి సోమప్ప (42) బుధవారం పొలంలో పంటకు నీరందిస్తుండగా అలసట ఏర్పడటంతో పొలం దగ్గర నుండి ఇంటికి వచ్చి సేదతీరే సమయంలో అకస్మాకంగా చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడు ఉలిగి సోమప్ప గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు ఎనలేని కృషి చేశాడని తెలిపారు. మృతుడు సోమప్పకు భార్య పార్వతమ్మ, ముగ్గురు పిల్లలు కలరని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు కుటుంబాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకోవాలని మృతుడు తరపున బంధువులు తెలిపారు. సోమప్ప మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య..


రంగన్న, పాత చిత్రం

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలంలోని నిట్ర వట్టి గ్రామంలో రంగన్న (25) అనే యువకుడు కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే నిట్ర వట్టి గ్రామానికి చెందిన బసమ్మ కుమారుడు రంగన్న గత కొద్ది రోజులుగా కుటుంబ కలహాలతో సతమతమవుతున్నారు. తాను బెంగుళూరు కు వలస పోతానని తల్లికి తెలపగా ఆమె వద్దు పెళ్లి చేస్తాను ఇక్కడే ఉండు అంది.అయినా తల్లి మాటలను లెక్క చేయకగత మూడు రోజుల క్రితం బెంగుళూరు కు వెళ్లిన రంగన్న ఆదివారం తిరిగి వచ్చి బుధవారం గ్రామ సమీపంలో పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు.

# ఫిబ్రవరి 8 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహణ**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ శనివారం టెక్కె భరతమాత గుడి దగ్గర ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరుతాయని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్‌రవి కృష్ణ, కార్యదర్శి జి.రామసుబ్బారెడ్డి తెలిపారు.జిల్లా స్థాయి ఓపెన్ కేటగిరిలో మహిళలకు, పురుషులకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు కెవిఆర్ ఆసుపత్రి ప్రముఖ ఎము కలు,కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈనెల ఏడవ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదుచేసుకోవాలి.ఇతర వివరాలకు 9010451585 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# యాగంటి బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన అన్ని శాఖల అధికారులకు గురువారం నాడు సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ.ఓ చంద్రుడు తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో పొదుపు భవనం నందు ఎంపిడిఓ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎంపిడిఓ టంగుటూరు వైద్యాధికారి పోలీసు శాఖతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొననున్నారు.

సూర్య



# పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రాయలసీమ జీవనాడి అయిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య బుధవారం సంద ర్శించారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద జరుగుతున్న సైడ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడ జరుగుతున్న పనులను ఈఈ పార్థసారధిని అడిగి తెలుసుకున్నారు. పనులలో నాణ్యతలోపించకుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, డీఈ నాగేంద్రకుమార్, ఏఈలు విష్ణువర్ధన్‌రెడ్డి, తిమ్మారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరిత



అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కల్లూరు,మేజర్ న్యూస్ :** కల్లూరు మండలం తడ కనపల్లె గ్రామంలో పలు అభివృద్ధి పనుల్లో భాగం గా బుధవారం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి,ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు,నందికోట్కూ రు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి లు ముఖ్యఅతిథులుగా పాల్గొని నూతన గోకులం షెడ్డును ప్రారంభోత్సవం చేశారు. అలాగే సిసిరోడ్లు మరియు తాగునీటి చెరువుకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సహరాబి,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి రామాంజనేయులు,ఎంపిడిఓ నాగ శేషాచల రెడ్డి,మైనర్ ఇరిగేషన్ డిఈ నాగరాజు,పంచాయతీ రాజ్ డిఈ నాగిరెడ్డి,ఏఈ రవిమోహన్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు,మండల నాయకులు పుసలూరు ప్రభాకర్‌రెడ్డి,కాంట్రాక్టర్ సుల్తాన్‌భాష,గ్రామ నాయకులు బుబేదా,షఫీ,జనసేన పార్టీ సలాం,ఐటిడిపి నాయకులు హుస్సేన్,మహబూబ్ భాష,సముద్రం కోటి,ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**- విశ్రాంత శాప్ టెక్నికల్ డైరెక్టర్ నాగరాజు**



పోటీలకు హాజరైన క్రీడాకారులతో అథితులు

**కర్నూలు స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** జిల్లాలో బాస్కెట్‌బాల్ క్రీడా అభి వృద్ధితో పాటు క్రీడాకా రుల సంక్షేమానికి అహ ర్నిషలు కృషి చేస్తానని విశ్రాంత శాప్ టెక్నికల్ డైరెక్టర్ నాగరాజు అన్నా రు. బుధవారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం నందు జిల్లా స్థాయి అండర్-16యూత్ బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలను జిల్లా సంఘం ప్రతినిధి దాదా బాషా ఆద్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తను బాస్కెట్‌బాల్ శిక్షకుడిగా కర్నూలు లో పనిచేసే సమయంలో అనేకమంది రాష్ట్ర,జాతీయ స్థాయిలో పాల్గొన్నారన్నారు. అనంతరం దాదాబాష మాట్లాడుతూ పోటీలకు సుమారు 200మంది క్రీడాకారులు హజరయ్యారని తెలిపారు. ఎంపికైన జట్టు ఈ నెల 7న కర్నూలు నుంచి రాష్ట్ర పోటీలకు బయలుదేరి వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ కోర్డినేటర్ డాక్టర్ శివ కిషోర్,ఇంజనీరింగ్ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు వెంకటేష్,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్,శీను,షబ్బీర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోండి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ కార్పోరేషన్లకు సంబంధించి స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 7వ తేదీ చివరి తేదీ కాబట్టి ఆసక్తి కల వారందరూ త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కోరారు. 8వ తేదీన ఆయా బ్యాంక్‌ల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు.

# పసుపుల గ్రామంలో తాళం వేసిన ఇంట్లోకి చొరబడిన దొంగలు

◆ **30 తులాల బంగారం, వెండి దోచుకెళ్లిన దుండగులు**

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు తాలుక పిఎస్ పరిధిలోని పసుపుల గ్రామంలోని కురువగేరి నందు తాళం వేసిన ఇంట్లోకి దొంగలు చొరబడి 30తులాల బంగారం దోచుకెళ్లిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. కురువగేరి నందు ఖాదర్ భాషా ఇంటి నంబర్ బి/3కు గత నాలుగు రోజుల నుంచి ఇంటికి తాళం వేసి వారి అత్త వారి ఇంటికి బెకారకట్ట వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాకు వెళ్లినట్లు బాధితులు తెలిపారు. బుధవారం ఇంట్లో దొంగతనం అయ్యిందని ఫోన్ చేసి చెప్పగా తాము ఇంటికి వెళ్లి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు సుత్తితో పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని దాదాపు 25నుండి 30తులాల వెండి,బంగారు ఆభరణాలు దొంగలు దొంగలించుకున్నారని తెలిపారు. ఈ విషయమై కర్నూలు తాలుక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తాలుక సిఐ ఉత్తర్వుల మేరకు క్రైం పార్టీ వారు నేర స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి పరిశీలించారు.



బీరువాలో సామాగ్రిని చెల్లాచెదురుగా పడేసిన దుండగులు

# ఘనంగా మారెమ్మవ్వ దేవర ఉత్సవాలు

◆ కన్నుల పండుగగా కుంభాభిషేకాలు

◆ అమ్మవారిని దర్శించుకున్న నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామంలో వెలసిన మారెమ్మవ్వ దేవతల ఉత్సవాలు రెండురోజులపాటు నిర్వహించడం జరిగింది. మంగళ వారం నుండి బుధవారం వరకు పూజ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి గ్రామదేవతను గ్రామ పురవీధులు గుండా మేళతాళాలతో, కలశాలతో ఊరేగింపుగా వచ్చి దేవాలయాల్లో ప్రతిష్టించారు. బుధవారం ప్రతి ఇంటి నుండి కుంభాభిషేకాలు మేళతాళాలతో గ్రామ మేటిగౌళ్ళ ఆధ్వర్యంలో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామం ప్రశాంతంగా ఉండాలని ప్రజలు సుఖ:సంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకోవడం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వైకాపా నాయకులు, తెలుగుదేశం నాయకులు మురళీరెడ్డి, రామకృష్ణరెడ్డి, రామిరెడ్డి, అయ్యన్న, వక్రాణి వెంకటేశులు, నాడిగేని తాయన్న, జ్ఞానేష్ , సజ్జలగుడ్డం నాయకులు కురువ మల్లయ్య, మూకప్ప, కురువ విశ్వనాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, హనుంమంతరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పూజలు అందుకుంటున్న అమ్మవారు



కలశాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

# విధేయతకు "పట్టం"



బండా నరసప్ప

● బివి కుటుంబానికి సేవకుడికి పదవి నజరాన

● అటెండర్ నుండి టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడుగా నరసప్ప ఎన్నిక

● తెదేపాలో హర్షం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్‌న్యూస్ :** 15 ఏళ్లుగా బి.వి కుటుం బానికి సేవకుడిగా నియమితుడై విదేయతను చూపిన చేనేత కు టుంబానికి ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వ ర రెడ్డి పట్టం కట్టారు. చిన్నపాటి జీతానికి ఇటు కార్యాలయంలోను, బి.వి కుటుంబం తోనూ ఎంతో విశ్వసనీయతను చురుగొన్న అటెండర్ నరసప్ప కు నజరానగా చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప నెలకొల్పిన ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఉపాధ్యాక్షుడిగా నియమిస్తూ విదేయతకు పట్టం కట్టారు. చేనేత కుటుంబానికి చెందిన బండా సవారప్ప, రాములమ్మ కుమారు డైన బండా నరసప్ప ఇంటర్మీడియట్‌లో సెరికల్చర్ విద్యను అభ్యసించాడు. కుటుంబ పరిస్థితులు బాగులేక నేత పనికి ఎక్కారు. అక్కడ చేనేత కుటుంబాలు చిన్నాబిన్నం అయిన సంద ర్భంలో మాజీ మంత్రి బి.వి మోహన్ రెడ్డి నరసప్పను చేరదిసి టిడిపి కార్యాలయంలో అటెండర్‌గా నియమించుకున్నారు. 2010 నుండి బి.వి కుటుంబానికి ముఖ్య అనుచరుడుగా మారి పోయిన నరసప్ప వివిధ సందర్భాల్లో తన వాకుచ్ఛాతుర్యంతో చేనేత సమావేశాల్లో మంచి ఉపన్యాసాలు అందించి బి.వి కుటు ంబం వెంట చేనేతలు ఉండవల్సిన అవాస్యకతను వెల్లడించేవా రు. ఇలా బి.వి తనయుడు జయనాగేశ్వర రెడ్డితో కూడా సేవకు డిగా ఉంటూ వస్తున నరసప్పకు రేపు ప్రమాణస్వీకారం చేసే టౌన్ బ్యాంకు పాలక వర్గంలో అవకాశం దక్కడం టిడిపి క్యాడర్‌లో హర్షం వ్యక్తం అవుతుంది.

# టౌన్ బ్యాంకు పాలకవర్గంలో "అడిమి నవీన్ కుమార్"

● కూటమి పాలనలో డైరెక్టర్ పదవి దక్కించుకున్న జనసైనికుడు

● పవన్ కళ్యాణ్ ఆశయసాధనలో పయనిస్తా



**ఎమ్మిగనూరు మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పద్మశ్రీ మాచాని సోమప్ప నెలకొల్పిన ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో జనసైనికుడైన అడిమి నవీన్ కుమార్‌కు చోటు దక్కింది. కూటమి పాలన ఒప్పందాల ప్రకారం 2024 ఎన్నికల్లో బి.వి గెలుపుకు వారి అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు ముమ్మర ప్రచారం చేసిన వ్యక్తిగా గుర్తించి ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డి నవీన్ కుమార్‌కు పట్టణంలోని టౌన్ బ్యాంకు డైరెక్టర్‌గా నియామకం అందించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పాలకవర్గ జాబితాలో పేరు దక్కించుకున్న నవీన్ పవన్ కళ్యాణ్ ఆశయసాధన మేరకు పయనిస్తామంటూన్నారు. 2016 ఏడాదిలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి పార్టీ నాయకుడు చల్లా వరుణ్ ఆధ్వర్యంలో జనసేనలో చేరిన నవీన్ కుమార్‌ను పార్టీ గుర్తించి ముందుగా పవన్ కళ్యాణ్ ఆశయసాధన సమితిలో సభ్యుడిగా నియామకం అందించారు. 2018లో కర్నూలు జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడిగా నియమించారు. అంచలు అంచలుగా నవీన్ కుమార్ జనసేన నుండి దూసుకుపోతూ పవన్ కళ్యాణ్ సైనికుడిగా కూటమి పాలకులను మెప్పించి ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. పాలక మండలి అంతా నామినేటెడ్ పదవుల్లో భాగంగా ఈనెల 7వ తేదిన ప్రమాణస్వీకారం చేయనున్నారు. అదేరోజు జనసైనికుడిగా కూటమి పాలకులు అందించిన పాలకవర్గంలో ప్రమాణం చేయబోతున్నారు. నిరుపేద కుటుంబంలో నవీన్ ను గుర్తించడం ఇటు పద్మశాలి కుల సుంఘం, జనసైనికులు అభినందనలు తెలుపుతున్నారు. ఇది ఇలా ఉండగా ఒకసాధారణ యువకుడిగా ఉన్నటువంటి తనను గుర్తించి టౌన్ బ్యాంకు డైరెక్టర్‌గా నియమించినందుకు జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్‌కు, పార్టీ ప్రధాన కార్యదర్శి కోణిదల నాగేంద్ర బాబుకు, స్థానిక ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర రెడ్డికి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.